# ధర్మగిరి క్షేత్ర మహిమ



హైద్రాబాద్ బస్‌డిపోకి ఇరవైనాలుగు కిలో మీటర్ల దూరంలో షంషాబాద్ అనే గ్రామం వుంది. ఆ గ్రామానికి సుమారు నాలుగు కిలోమీ టర్లలోపులోనే ధర్మగిరి క్షేత్రం ఉంది. శ్రీ షిర్డిసాయి ధర్మగిరిలో వేంచేసి ఉండటం వలన ధర్మసాయిగా పేరుపొందారు. ఆ ధర్మగిరి క్షేత్రంలో ధర్మగంట చేతబూని, ధర్మాన్ని కాపా డడానికీ, ధర్మాన్ని నిలపడానికీ తాను వేంచేసి యున్నానని తెలియచేసేవిధంగా ఉంటుంది శ్రీ షిర్డిసాయి దివ్యమంగళ విగ్రహం. హైద్రాబా ద్‌లో చార్మినార్ దగ్గరనుంచి, కోఠీ దగ్గరనుంచి, ప్రతి అరగంటకో బస్ చొప్పున ధర్మగిరి క్షేత్రా నికి బస్సులున్నాయి.

ఈ క్షేత్రానికి వచ్చి, శ్రీసాయిని దర్శించిన వెనువెంటనే కోరికలు తీరటం, ఆరోగ్యాలు బాగుపడటం, రోగాలు నివారణ కావటం జరగ టం వలన పెద్దగా వసతులు అక్కడ లేకపోయినా కూడా భక్తులు తమ కోరికలు తీర్చుకోవడం కోసం తండోపతండాలుగా వస్తూ, స్వస్థత, జయం, విజయం పొందటం, అవి పత్రికా ముఖంగా వెల్లడిచేయటం నిత్యం జరుగుతూ వుంటాయి.

ఆ క్షేత్రంలో అడుగిడితే చాలు - సర్వాభీ ష్టాలూ నెరవేరడమేకాక, పరీక్షలు పెట్టేందుకు వచ్చేవారికే పరీక్షలు జరగటం మరీ విడ్డూరం. ఏది ఏమైనా అందరూ తమతమ కోరికలు తీర్చు కుంటూ ఉపశమనం పొందే ఏకైక క్షేత్రంగా పేరు పొందింది. అంతటా అతి త్వరలో ఎంతో పేరు గాంచిన మహామహిమాన్విత క్షేత్రం ఈ ధర్మగిరి క్షేత్రం!

పెళ్లిళ్లు కానివారికి అతి త్వరలోనే పెళ్లిళ్లు కుదరడం, ఉద్యోగాలు లేనివారికి ఉద్యోగాలు రావడం, ఆదాయాలు పెరగడం, అప్పులు తీర డం, సంతానహీనులకు సంతానప్రాప్తి కలగడం ఇలా ఒకటేమిటి మనిషియొక్క కోరికలు ఏవైనా సరే ఆ గిరిని చేరినంతనే శీఘ్రంగా తీరిపోవటం వలన మహా మహిమాన్విత ధర్మక్షేత్రంగా పేరు పొందింది ఈ క్షేత్రం! ఆ గుడి ప్రాంగణంలో చుట్టూరా యింకా చాలా ఆలయాలు ఉన్నాయి.

జి. రామలక్ష్మి, హైదరాబాదు